ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI" Phone: Editorial—72127 Office: Three Lines—72128
Regd. No. H/SD-6 ఉదయం •
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి
క్యాబినెట్ 249 సెం. మీ. వరకు నెలకు రూ. 6.40
కంట్రాక్టు 250 సెం. మీ. నెలకు 8.30
కంపెనీ పెండర్లు, కోర్టు నోటీసులు 5.50
కంపెనీ అర్థశోషణాన్యాసాలు సెం. 1.40
ప్యానల్స్, క్యాబినెట్ 88.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు 27.50
(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

| | స్థానిక చందాలు ద్వారా | పోస్టు ద్వారా | విదేశం ద్వారా |
|---|---|---|---|
| ఒక నెలకు | 6-40 | 8-00 | 8-80 |
| మూడు నెలలకు | 18-20 | 18-00 | 19-80 |
| అర్ధ సంవత్సరానికి | 32-40 | 36-00 | 39-60 |
| సంవత్సరానికి | 64-80 | 72-00 | 79-20 |

వివరాలకు:— సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి" 55, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-3 (ఆం.ప్ర.)

సంపుటి : 15 సంచిక 112 • సికింద్రాబాద్ 23—1—1975 గురువారం • 4 పేజీలు : 18 పైసలు

# స్పీకర్ ఎన్నిక సమస్యపై పార్టీలోని ప్రత్యర్థివర్గం సవాలును ఎదుర్కొనడానికి సిద్ధమని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జనవరి 22 (పి టి ఐ)

విధానసభ స్పీకర్ పదవికి తాము ఒక అభ్యర్థిని పోటీపెడుతున్నట్టు ప్రకటిస్తూ కాంగ్రెస్‌లోని ప్రత్యర్థివర్గం విసరిన "సవాలును" ఎదుర్కొనే నిమిత్తం శాసనసభ సమావేశాలు జరిగే జనవరి 27న తేదీ సాయంత్రం 6గంటలకు జరగవలసివున్న లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని మధ్యాహ్నం ఒంటిగంటకే ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి సాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు అనుయాయులుగా పరిగణింపబడే 6గురు మంది కాంగ్రెస్ శాసనసభ్యులు అంతకుముందు ఒక సంయుక్త ప్రకటనలోనూ రాష్ట్రమంత్రి అసెంబ్లీస్పీకర్ పదవికి తమ అభ్యర్థిని పోటీకి పెట్టనున్నట్టు వెల్లడించారు. ఆ ప్రకటన చేసిన వారిలో ఎడుగురు మాజీ మంత్రులున్నారు.

శ్రీ పిడతలరంగారెడ్డి అధ్యక్షతన సమావేశాలకు మంత్రి పదవిని స్వీకరించినందున స్పీకర్ పదవి ఖాళీ అయింది. జనవరి 28న తేదీనాడు స్పీకర్ పదవికి ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ సమావేశం జనవరి 27నాడు ప్రారంభమవుతున్నది. స్పీకర్ పదవికి నామినేషన్లు దాఖలు చేయడానికి ఆ రోజు సాయంత్రం 6గంటల వరకు గడువు ఉన్నది.

పార్టీ నియమావళి ప్రకారం పార్టీ యే స్పీకర్ పదవికి అభ్యర్థిని ఎన్నుకోవలసి ఉన్నదని, అందుకుగాను అలాగే జరగాలని పట్టుపడతామని ఈ ప్రకటన చేసిన శాసనసభ్యులు పేర్కొన్నారు. కాని ఈసారి అలాకాకుండా శాసనసభా పార్టీ సమావేశాన్ని 27వతేదీ సాయంత్రం 6గంటలకు జరగవలసివున్న లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశాలకు ఒకటిన్నర గంటకు అంటే మామూలే సమయం మారిన తర్వాత ఏర్పాటు చేయడం గమనార్హమైన అభ్యర్థిని పోటీకి నిలబెట్టడం తప్పదం లేదని వారు స్పష్టం చేశారు.

ఆ ప్రకటనను "ఒకరకమైన ఎత్తుగడ"గా అభివర్ణిస్తూ, అది తమకు ఆశ్చర్యం కలిగించలేదని ముఖ్యమంత్రి అన్నారు.

కిరణ్ తాను బయలుదేరి వెళ్ళే ముందు విధాన సభ సమావేశాలు ఆరంభమయే తరుణంలో ఇక్కడ ఏదో జరగబోతున్నదని అనుకుంటూనే వున్నానని ముఖ్యమంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి రేపు ఢిల్లీకి వెళ్ళనున్నారు.

"ఎవరికి తెలియకుండా ఎత్తుగడలకు తాను లొంగేది లేదు. ఆ సవాలును తాను ఎదుర్కొంటాను" అని ముఖ్యమంత్రి ప్రకటించారు.

పార్టీలో తమకు అత్యధిక సంఖ్యాకుల మద్దతు ఉన్నదని స్పీకర్ పదవికి పోటీచేయదలచిన రెడ్డి పోటీచేసే "ఓడిస్తా"మని ఆయన చెప్పారు.

విధానపక్ష స్పీకర్, విధాన పరిషత్తు చైర్మన్ డిప్యూటి స్పీకర్, డిప్యూటిచైర్మన్ పదవులకు అభ్యర్థులను ఎంపిక చేసేకార్యక్రమాన్ని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో తమ నాయకుడు నిర్ణయిస్తారని ఆయన అన్నారు.

విధానపక్ష స్పీకర్, విధాన పరిషత్తు చైర్మన్ డిప్యూటిస్పీకర్, డిప్యూటిచైర్మన్ పదవులకు అభ్యర్థులను ఎంపిక చేసేకార్యక్రమాన్ని తమ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో తమ నాయకుడు నిర్ణయిస్తారని వెల్లడించారు. ఆ పదవులకు తాము అభ్యర్థులను నిర్ణయించే అవకాశం ఇవ్వగలిగితే ఇవ్వగలిగితే ఇవ్వగలిగితే

## పంచాంగం

గురువారం - జనవరి 28

స్వస్తిశ్రీ శాంద్రమాన ఆనందనామ సంవత్సరం పుష్య శుక్ల దశమి ఉదయం గం. 9.28 నిండి వరకు తదుపరి ఏకాదశి కృత్తిక. ఉదయం గం. 11.10 నిండి వరకు. తర్వాత రోహిణి వర్జ్యం రాత్రి (తెల్లవారు జామున) గం. 2.45 నిండి నుండి గం. 4.18 నిండి వరకు.

దినమంతయూ సర్వ సాధారణముగా శుభము

ఉదయము పర్యాయములకు ఉద్యోగ ప్రయత్నములకు శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకు గృహములు, భూములు కొనుగోలు చేయుటకు విహారంగ సభలకు శుభము

వ్యాపార రంగం:- వెండిబంగారములు స్థిరాస్తులు షేర్ల ధర హెచ్చును మానెలా మానెగింజలు పత్తి జనవరి యదాతథముగా నుండును.

# ఆంధ్రభూమి

గురువారం, జనవరి 23

## నడుస్తున్న నాటకం

స్మగ్లర్లు సంగతి అందరూ పూరిగా మరచిపోయారు:- వాళ్ళ ఊసుకూడా ఇప్పుడెవరూ ఎత్తడంలేదు:- మొత్తం ఆ వ్యవహారం మరుగునపడి ప్రజల మనస్సు నుండి తుడిచిపెట్టుకు పోయింది;-అతిముఖ్యమైన విషయాలను కూడా జాతి ఎంత త్వరగా మరచిపోగలదో తెలుసుకోవడానికి ఇదోక దాఖలా:— కొద్ది మాసాల క్రితమే స్మగ్లింగ్ సమస్య మొత్తం దేశాన్ని ఒక వూపువూపేసింది:- ఉవ్వెత్తుగా ఒకకెరటంలేచి అందరిని ఉక్కిరి బిక్కిరి చేసింది:-ఓహో, ఎన్ని అరెస్టులు! ఎన్ని కథలు! దేశానికి రెండుమూడు మాసాలపాటు స్మగ్లింగ్ వినోదకార్యక్రమాలపాలు తప్ప మరొక ధ్యాస లేకుండా పోయింది:- ప్రతికలనిండా అవే వార్తలు:-స్మగ్లర్ల కథలతో పేజీలకు పేజీలే నిండిపోయాయి:- స్మగ్లింగ్ వ్యాపారాన్ని అణచివేసి తీరతామని నాయకుల భీష్మ ప్రజ్ఞలు పతాక శీర్షికలలో కనపడేవి:- అంత సంరంభమూ హఠాత్తుగా ఆగిపోయింది — ఇప్పుడు తలుచుకొంటే అదినిన్న మొన్నటి కథవలెగాక క్రిందటి శతాబ్దపుకథవలె అనిపిస్తుంది:- మన అవగాహనకు అంతదూరమైంది:- దక్షిణ కొద్ది స్మగ్లర్లను అరెస్టుచేసామాగదా వాళ్లందరూ ఇప్పుడేమైనారు? ఎక్కడున్నారు? నిన్నటి భాటియాలు, మీర్జాలు, ఇంకా నిర్బంధంలోనే ఉన్నారా? లేక, విడుదలై యథాప్రకారం తమ వ్యాపారం చేసుకొంటున్నారా? ఎవరికి తెలుసు? అడిగినా చెప్పేదెవరు? ఏ విషయమైనాసరే మనదేశంలో ప్రజలు ఇటే మరచిపోతారు:- వాళ్లకు క్షణికానుభవాలేముఖ్యం:- అందువల్లనే బలమైన ప్రభావప్రాయమంటూ లేకుండా పోయింది:— ఈ బలహీనతను కనిపెట్టిన పాలకులు ప్రజల్ని అడుగడుగునా మభ్య పెట్టగలుగుతున్నారు:-

అధికధరలసంగతి ఇప్పుడు అందరూ పూరిగా మరచిపోయారు:- వాటిగురించిమాటాడుకోవడం కూడా మానేసారు:- ప్రయోజనం లేదని తెలిసాక మాట్లాడడం దేనికి? ఏది ఏ విషయంలో కూడా దేశంలో విన్నగాక మొన్న పెద్ద దుమారం రేగిపోయింది:- ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఉద్యమాలూ, ఊరేగింపులూ జరిగాయి:- జనం ఆగ్రహించారు! పాలకుల్ని విమర్శించారు, అరిచారు, ఆవేశం తెచ్చుకొన్నారు:- అఖరుకి కాంగ్రెస్ పార్టీకి పరమ విధేయంగా ఉండే మితవాద కమ్యూనిస్టుపార్టీకూడా యదాశక్తి ధరల వ్యతిరేక ప్రదర్శనలు ఏర్పాటుచేసి ప్రజల అసంతృప్తిని అదుపులో పెట్టి పాలకులకు తోడ్పడింది:- మొదట్లో పాలకులు విమర్శకులందరిని ఘాటుగా మందలించేవారు:- ధరల పెరుగుదల ఒక్క మన దేశంలోనే కాదని, అది ప్రపంచ వ్యాప్త పరిణామమని కనుక భరించాలని వివరించేవారు:- ప్రజల అసంతృప్తి ఎక్కువయే సరికి పేటు ఫిరాయించి కొంచెం దిగి వచ్చారు:- అధికధరల నిరోధానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తుందని పుష్కలంగా హామీ లివ్వడం ప్రారంభించారు:- బ్లాక్ మార్కెట్ వ్యాపారుల్ని తదితర సంఘవిద్రోహ శక్తుల్ని కనీసం బాహాటంగానైనా హెచ్చరించారు:- జీవనావసర వస్తువులు మార్కెట్ నుండి అదృశ్యమవడం ప్రారంభించే సరికి ఇక గత్యంతరంలేక పాలకులు లాంఛన ప్రాయంగా అక్రమ నిల్వదారులమీద దాడులు జరిపి నాలుగు సబ్సిడీ బట్టల్ని, నాలుగు వనస్పతి డబ్బాలను పట్టుకొని వాటికే ఘనంగా ప్రచారం చేసారు:- బట్టల మిల్లుల వారు కంట్రోలు వస్త్రాలను ఇతోధికంగా ఉత్పత్తి చేయాలని, సబ్సిడీ కంపెనీలవారు "ప్రజల సబ్సిడీలు" తయారుచేసి, సరసదరకు విక్రయించాలని ఆదేశాలు ఇచ్చారు - బట్టల మిల్లులవారు ఖాతరుచేయలేదు గాని సబ్సిడీ కంపెనీలవారు మాత్రం ప్రజల మీద అక్కసు తీర్చుకోడానికి చౌకసబ్సిడీలు తయారుచేసి ప్రజలకు అందించారు:- నాణ్యంలో అవి పనిచేయం మొత్తం మీద కొత్తప్రమాణాలు సృష్టించాయి:- ప్రజల ఉద్రేకాలు చల్లారిపోవాక్రమంగా అలసట వచ్చాక ప్రభుత్వం యథాప్రకారం ధనిక స్వాములని బుజ్జగించి వాళ్లకు సుఖశేషూర్చడానికి సకల సహాయాలూ చేసింది:-వనస్పతిమీద కంట్రోలు ఎత్తివేసింది:- చక్కెర ఉత్పత్తి దారులకు రకరకాల మినహాయింపులు ఇచ్చింది;- ఒకవంక ఇవన్నీ చూసూ మరొక వంక ప్రజల్ని వంచించడానికి భారీ ప్రచారం లేవదీసింది:- పెట్టుబడిదారి వర్గాల ప్రచార సాధనంగా ఉపయోగించే భారీ పత్రికల వాళ్లందరూ అకస్మాత్తుగా ఒక శుభ మూహూర్తాన దరలు తిరోముఖం పట్టాయని బహ్మాండమైన ప్రచారం ప్రారంభించారు:- ప్రభుత్వం తరపున నగారా మోగించే ఆర్థికశాస్త్రనిపుణులూ; గణాంక విశారదులూ ఎవేవో అంకెలు ఏకరువు పెట్టి కొన్ని పారిశ్రామిక ముడి పదార్థాల ధరలు పేర్కొని రసాయనిక ద్రవ్యాల ధరలు ఉదహరించి అవి స్వల్పంగా తగ్గాయి కాబట్టి జీవనావసర వస్తువుల ధరలన్నీ మాసానికి 3 శాతం చొప్పున పడిపోతున్నాయని ప్రజలకు నూరిపోయడం ప్రారంభించారు:- ఇక లాభంలేదని ప్రజలు చేతులెత్తి దండం పెట్టేసారు:- ప్రభుత్వాన్ని దారికి తీసుకురావడం తమతరం కాదు:- ప్రతిమంచిచడం అంతకంటే అసాధ్యం:- పెరుగుతున్న ధరలు తరుగుతున్నాయని నిజాన్ని తల కిందులు చేసే ప్రచారానికి ప్రజలు మూర్ఛపోయి, ఎలాగో తేరుకొని కాలక్షేపం చేస్తున్నారు:-

నల్లధనం గురించిమాటాడుకోవడం ఇప్పుడెవరూ మాట్లాడటంలేదు:- పన్నులఎగవేత సమస్యఅందరూ పూర్తిగా మరచిపోయారు:- స్మగ్లర్ల అరెస్టులు జోరుగా జరిగే సమయంలో, ఆదాయం పన్ను అధికారులుకూడా జోరుగాకొన్నిదాడులు జరిపి గుప్త ధనాన్ని బంగారాన్ని స్వాధీనం చేసుకొన్నారు:- అప్పట్లో దాడులు ముమ్మరంగా జరిగాయి:- దుర్గంధపూరితమైన ఆర్థిక వ్యవస్థలో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు ప్రాణం లేచి వచ్చినట్లయింది:- ప్రభుత్వంలో నిజంగా పరివర్తన వచ్చిందనీ, ఆర్థిక రంగంలోని కల్మషాన్ని కొంతవరకైనా సర్దుబాటుచేయడానికి పాలకులు ముందుకు వచ్చారని ప్రజలు ఆ తరుణంలో భ్రమించారు:- నల్లధనం ఉత్పత్తి వల్ల మొత్తం జాతీయ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైంది:— దేశమే దివాలా తీసే స్థితికి వచ్చింది:- పాలకులు పశ్చాత్తాపం ప్రారంభించారని ప్రజలు భావించారు:- ఇంతలో హఠాత్తుగా దాడులు ఆగిపోయాయి:- కారణం ఎవరికి తెలియదు:- ప్రభుత్వం మాట వరుసకైనా ఏదీ చెప్పలేదు:- అంతవరకూ నల్లధనం గురించి పత్రికల సిండికేట్ వ్యాసాలు తెగ వ్రాసిన రాజకీయ వ్యాఖ్యాతలు కలాలు కూడా హఠాత్తుగా ఆగిపోయాయి:- ఆ ఊసు ఎత్తడం మానేసారు:- జాతీయ పత్రికలవారూ మేధావులూ వ్యాఖ్యాతలూ అందరూ ఒక్కసారిగా దేశంలోని సమస్యలను ఒకమూలకునెట్టి ఖండాంతరాలవైపు దృష్టి సాగించారు — మనదేశంలో పరిణామాలకంటె బెజ్నేవ్ ఆరోగ్యం, చౌఎన్ లై రాజకీయ భవితవ్యం, టాంజానియాలో మొక్కజొన్నపంట, టిబెట్టులో రాజకీయ వాతావరణం-ఇవన్నీ మనకు ప్రముఖ సమస్యలై కూర్చున్నాయి:— హిందూ మహా సముద్రాన్ని శాంతి మండలంగా ఉంచడం మన దేశ ప్రజలకు అతి ప్రధాన సమస్యగా చిత్రిస్తున్నారు:- నిజానికి మన జాతీయ రాజకీయ రంగం కంటె హిందూ మహా సముద్రం ఇవాళ ప్రశాంతంగా ఉంది:-ఇప్పట్లో దానికి ఇబ్బంది ఏదీ రాబోదు:- ఐనాసరే, మన రాజకీయనేతలందరూ ఆ ఒక్క సమస్యను తీసుకొని అదేపనిగా కల్పంలో నూరుతున్నారు:- బీహారు రాజకీయ వాతావరణం కంటె టిబెట్టు రాజకీయ వాతావరణం ఎక్కువ ముఖ్యమైపోయింది:- పాలకవర్గం వారందరూ కలసి ఇలా బుద్ధి పూర్వకంగా ప్రజల దృష్టిని ఇటుకేటో మళ్ళిస్తున్నారు:— పాలకుల వంచనా శిల్పాన్ని ప్రజలు పూర్తిగా గ్రహిస్తే బాగుండునుగాని, గ్రహించినా చేసేదేమున్నది?

# జయప్రకాశ్ ఉద్యమానికి మూలమైన సమస్యల పరిష్కారానికి కృషి

## కేంద్ర మంత్రి మోహన్ ధారియా సూచన

పూనా జనవరి 22 (పి టి ఐ)

బీహార్ విధానసభ రద్దు విద్యాసంస్థల బాయికాట్ వంటి జయప్రకాశ్ నారాయణ కోర్కెలతో తాము ఏకీభవించక పోయినా, అవినీతి ఎన్నికల సంస్కరణ, నిరుద్యోగం వంటి మూల సమస్యలను నిర్లక్ష్యం చేయడం సరికాదని కేంద్ర పనుల గృహ వసతిశాఖ సహాయమంత్రి మోహన్ ధారియా నేడు అభిప్రాయపడ్డారు

రెండురోజుల మకాంపై రేపు ఇక్కడికి జయప్రకాశ్ నారాయణ్ రానున్న సందర్భంగా పత్రికా విలేకరులు మోహన్ ధారియాను కలుసుకోగా ఆయన వివరంగా తెలిపారు సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ నారాయణ్‌కు కాంగ్రెస్ వాదులు తగుగౌరవాన్ని ఇవ్వగలరని జయప్రకాశ్ వ్యతిరేక ప్రదర్శనలు జరుపకూడదని యువజన కాంగ్రెస్ నిర్ణయించినదని జయప్రకాశ్ నారాయణ్‌కు రేపు మధ్యాహ్నం ఇచ్చే పౌరసన్మానానికి పూనాయునివర్సల్ కార్పొరేషన్ కాంగ్రెస్ సభ్యులు 24 మంది హాజరుకాగలరని మోహన్ ధారియా అన్నారు

దేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత తీవ్ర పరిస్థితిని చర్చించి తగు పరిష్కార మార్గాలను అన్వేషించడానికి ప్రధాని జాతీయ నాయకుల చర్చలు జరుపడం తగునని మిత్రమ ప్రభుత్వంకాని ఆకస్మిక ఎన్నికలు లేక అవకాశవాద పొత్తులు పరిష్కారం కావని సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలను క్షుణ్ణంగా చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు

కాంగ్రెస్ అగ్రనాయకత్వం దేశాన్ని ఎదుర్కొనే ఈ సమస్యలను వివరంగా పరిశీలించలేదని తాము భావిస్తున్నామని. సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పరిస్థితి పరిశీలించుకొనడం లేక నిందారోపణలు చేసుకొనడంవల్ల ప్రజల ఇబ్బందులు పరిష్కారం కాకోవని కేంద్రమంత్రి మోహన్ ధారియా అన్నారు

ధరలు తగ్గనిపక్షంలోతాను పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేయగలనని ఈ నెలకు చేసిన ప్రకటనను జ్ఞప్తికి తెగా తాము ఆ ప్రకటన చేసిన తర్వాత ప్రభుత్వం ధరల పెరుగుదల నిరోధానికి పెక్కు చర్యలు తీసుకొన్నదని ధరలు తగ్గకపోయినా పెరుగలేదని తాము భావిస్తున్నామని మోహన్ ధారియా అన్నారు. కాంగ్రెస్ ఒక్కటి దేశాన్ని ముందుకు నడుపగలదా? అని, జయప్రకాశ్ రెడ్డి పార్టీ రహిత ప్రజాస్వామ్యంలో నమ్మకం లేదని మోహన్ ధారియా అన్నారు జాతీయాభివృద్ధి కార్యక్రమాలలో యువకులు పాల్గొనేలా చేయాలని నిరుద్యోగాన్ని పరిష్కరించాలని, అవినీతి నిర్మూలనకు కృషి చేయాలని విద్యావిధానంలోను ఎన్నికల విధానంలోను మార్పులు తేవాలని ఆయన కోరారు

## విద్యార్థుల సస్పెన్షన్

(1వ పేజీ తరువాయి)

ముందు నేడు విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు

వైద్య విద్యార్థుల సంఘం కన్వీనర్ ఎన్ వెంకటరమణ ఒక ప్రకటనలో పోలీసులు 20మంది విద్యార్థి ప్రదర్శకులను తమ కస్టడీలోకి తీసుకున్నారని బలప్రయోగంచేసి మిగతావారిని చెదరగొట్టారని తెలియజేశారు

రాష్ట్ర పౌరహక్కుల కమిటి ప్రధాన కార్యదర్శి పి వెంకటేశ్వరు ఒక ప్రకటనలో ఎం. ప్రసాద్, శేషిరెడ్డి అనేకమంది వైద్య విద్యార్థులను ఈనెల 19న తేదీనుండి నిర్బంధంలోఉంచారని, వారిని మెజిస్ట్రేటు ముందు హాజరుపరచలేదని తెలిపారు

మెజిస్ట్రేటుముందు హాజరు పరచకుండా ఏవిద్యార్థిని నిర్బంధంలో ఉంచలేదని పోలీసువారు తెలుపుతున్నారు. తాము ఒక విద్యార్థిని మాత్రం అరెస్టుచేసి 24 గంటలలోగా మెజిస్ట్రేటుముందు హాజరుపరచినట్టు వారు తెలిపారు.

ఈరోజు ప్రదర్శనలో 21 మంది విద్యార్థులను తమఅదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు.

ఉస్మానియా వైద్యకళాశాల ఆవరణలో రాడికల్ విద్యార్థులపై విద్యార్థి పరిషత్ వారు సాగిస్తున్న గూండాయిజాన్ని విపక్ష రచయిత శ్రీ వరవరరావు, సికిందరాబాద్ కుట్రకేసులోని ఇతర నిందితుల నేడొక ప్రకటనలో ఖండించారు రాడికల్ విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని. కళాశాల ఆవరణనుండి పోలీసులను ఉపసంహరించాలని వారు కోరారు విద్యార్థుల గదులలోకి పోలీసులు ప్రవేశించి పుస్తకాలు ఎత్తుకు పోతున్నట్టు తెలిసినదని ఇది అత్యంత గర్హనీయమైన విషయమని వారు అన్నారు.

నేడు పౌర పోలీస్ సేవల ముందు నేడు ఉదయం ప్రదర్శనలు జరిపి విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జీని ఖండించారు, ఆంధ్రప్రదేశ్ రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ కన్వీనర్ శ్రీ ఎన్ వెంకటరమణ, రాష్ట్ర ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణ నేడు విడివిడిగా ప్రకటనలు చేసారు

## సికిందరాబాద్ డిప్యూటీ కమిషనర్‌గా పుల్లారెడ్డి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, జనవరి 22

సికిందరాబాద్ మునిసిపల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్‌గా శ్రీ కె పుల్లారెడ్డి నేడు పదవీ బాధ్యతలను స్వీకరించారు శ్రీ రెడ్డి ఇదివరకు వుత్తర విజయవాడ మండలం ప్రాంతీయ డెరెక్టరేగా పని చేశారు. సికిందరాబాద్‌లో ఆయన ఇదివరకు అసిస్టెంట్ లైసెన్సింగ్ ఆఫీసర్‌గా పని చేశారు అంతే కాకుండా సర్కిల్ అసిస్టెంటు కమిషనర్‌గాకూడా పనిచేశారు. హౌసింగ్ బోర్డు అసిస్టెంటు సెక్రెటరీగా, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్‌గా కూడా ఆయన పని చేశారు

## విశాఖ డైరెక్టాక్ తూర్పుగోడ పని ప్రారంభం

విశాఖపట్టణం జనవరి 22 (పి టి ఐ)

ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ ఇంజనీర్ ఇన్‌చీఫ్ లిఫ్టినెంట్ జనరల్ ఎన్.ఎస్. దాస్ నౌకాదళ తూర్పువిభాగం డైరెక్టాక్ పశ్చిమ గోడ నిర్మాణానికి ప్రారంభోత్సవ చేశారు మూడురోజుల మకాంపై వచ్చిన లిఫ్టినెంట్ జనరల్ దాస్ నౌకాదళ తూర్పువిభాగపు వివిధ కార్యాలయాలను సందర్శించారు నౌకాదళ తూర్పువిభాగం ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ కె. ఎల్. కులకర్ణితో చర్చలు జరిపారు

## ఆషూర్‌ఖానా నుండి దొంగిలించిన కత్తి, డాలు స్వాధీనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22

మీరాలంమండీలోని అల్వాములాఖ్యలోని ఆషూర్‌ఖానా నుండి దొంగిలింపబడిన అలీపాకర్ అనే కత్తిని, సైదర్ అనే డాలును నగర నేరపరిశోధకశాఖవారు దొరకించుకొనగలిగారు ఇవి దాదాపు 500ఏండ్ల క్రిందివని భావిస్తున్నారు ఐదువేల రూపాయల వరకుండొచ్చని తెలుస్తున్నది ఇవి జనవరి 16వ తేదీ రాత్రి ఆపహరింపబడినవి శాలిబండ సమీపంలోగల బాంక్ పక్క ఇమామెజహీన్‌మసీదు సమీపంలో పడివేసియుండి వున్నట్టు సమాచారం అందగానే కర్ఫ్ బాంచ్ పోలీసులు వెళ్ళారనిని స్వాధీనం చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు

## కుట్రకేసు 28వ తేదీకి వాయిదా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, జనవరి 22

సికిందరాబాద్ కుట్రకేసు నేడుముగ్గురు నిందితులు గైర్ హాజరైనందున జనవరి 28వ తేదీకి వాయిదాపడినది. ఆముగ్గురు నిందితులు నిరాహారదీక్ష చేస్తున్నారు నిందితుల తరపు న్యాయవాది శ్రీ పి వెంకటేశ్వరు వాకౌట్ చేశారనారు. కుట్రకేసును విచారణకు పంపుజూ నేడు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ వెంకటరావు ఉత్తర్వు చేయవలసి ఉండెను

# జనవాక్యం

## తెలుగు డిగ్రీ పరీక్షలు

ఆర్యా,

ప్రాంతీయ భాషాభివృద్ధికి తెలుగును మన పభుత్వము తాలూకా స్థాయివరకు ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకై అనేక సన్నాహాలు జరుపుతరుణమందు ఉస్మానియా విశ్వవిద్యాలయము కూడ తెలుగులోనే డిగ్రీ పరీక్షలు నిర్వహించుట హర్షదాయకం.

విచారమేమిటంటే, గత డిసెంబరులో జరిగిన డిగ్రీ పరీక్ష పత్రాలు తెలుగులో వ్రాయటానికి ఐదులు అన్ని ఇంగ్లీషుభాషలో వ్రాయటము జరిగినది దీనివలన ముఖ్యంగా తమ మాతృ భాషలో సుందరంగా వ్రాయాలనుకున్న పరీక్షా అభ్యర్థులందరు తమ సమయమును తర్జుమా చేయుటకొనుటకై వుపయోగించుకోవలసి వచ్చింది. వున్న వుపాధ్యాయులు కూడ తమ పట్టెక్కు కానందున, తర్జుమా చేయుటకై పరమత మైనారు. పరిమిత సమయములో చేయవలసిన్నన్ని ప్రశ్నలు చేయలేక పోయినారు ఇది తెలుగులో పరీక్షలను వ్రాసిన అభ్యర్థులకే కాక పరుభాషనే కళంకము రావున అది కారులు కూలంకశముగా ఆలోచించి పరీక్ష ఫలితాలు తెలియ జేయగలరని మనవి

అభ్యర్థి

దేవరకొండ.

# సమష్టివ్యవసాయ క్షేత్రాల అభివృద్ధికి చర్యలు

## సాంఘిక సంక్షేమదినం సందర్భంగా వివిధ జిల్లాలలో కార్యక్రమాల అమలు

హైదరాబాద్, జనవరి 22

మెదక్ జిల్లా సిద్దిపేట పట్టణంలో ఈ నెల 19వ తేదీన సాంఘిక సంక్షేమ దినోత్సవం సందర్భంలో ఉదయం ప్రభాత ఫేరీ జరిగింది హరిజనవాడను హరిజనుల గృహాలను శుభ్రం చేశారు హరిజనుల బాలబాలికలకు స్నానం చేయించి వారికి పలకలు పుస్తకాలు పంచిపెట్టారు

తహసీలు కార్యాలయంలో జండాను పలకు దొందిన 84మంది హరిజనులకు పొన్నాలకు దొందిన 24మంది హరిజనులకు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మహమ్మద్ ఇక్బాల్ అహ్మద్ పటాలు ప్రదానం చేశారు

ఇదే సిద్దిపేటసమితిలోని లింగారెడ్డిపల్లిగ్రామంలో అన్నికులాలవారుకలిసి ఉదయం ఊరేగింపు జరిపారు ఊరేగింపునకు సమితి అధ్యక్షులు శ్రీ ఎం. వెంకటగోపాలరెడ్డి బి డి వో వహమ్మద్ జావీద్ హుసేన్ నాయకత్వం వహించారు. ఊరేగింపు అనంతరం జరిగినసభలో హరిజన రైతులకు ఎరువులు పంచి పెట్టారు

చెర్యూలకుంటలో అర్థిక సహాయ సంస్థ పెట్టుబడితో ఇండియన్ బ్యాంకు రుణ సహాయంతో రెండు సేద్యపుబావుల త్రవ్వకం ప్రారంభించారు

చిన్న కోడూరు గ్రామంలో హరిజన హాస్టలులోని బాలబాలికలకు దుస్తులు, నోటు పుస్తకాలు పంచిపెట్టారు ఈ గ్రామంలోని హరిజన రైతులకు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు ఎరువులు పంచి పెట్టారు

ఖమ్మం పట్టణంలోని సమష్టి వ్యవసాయ క్షేత్రం సభ్యులైన 82 మంది రైతులకు విద్యాభోధనకై మరిపడగలో ఒక వయోజన విద్యా కేంద్రాన్ని ప్రారంభించారు హరిజన వాడను శుభ్రం చేశారు చెర్యూలకుంటలో అర్థిక సహాయ కార్పొరేషన్, ఇండియన్ బ్యాంకుల రుణ సహాయంతో ఈ పంపు సెట్టు బిగించి దేశారు.

సమితిలోని మూడు గ్రామాలలో భూమిలేని రైతులకు ఇచ్చిన పభుత్వ భూములలో వట్ సూత్ర పరకం నిధుల ముడబడిన 60 వేల రూపాయల వ్యయంతో మూడు సామూదాయక సేద్యపు బావుల త్రవ్వకం ప్రారంభించారు. హరిజన వాడలో లోరింగ్ బావుల పంపు సెట్టు మరమ్మతు తెయించారు

పసాహూర్‌లో వయోజన విద్యా కేంద్రం ప్రారంభించారు అలీపూర్ గ్రామం హరిజన వాడలో విద్యుద్దీపాలు వెలిగించారు. హరిజన రైతులకు ఎరువులు, కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు హరిజన వాడలను శుభ్రం చేశారు. హాస్టళ్లలోని బాలబాలికలకు పుస్తకాలు పలకలు దుస్తులు పంపిణీ చేశారు

సిద్దిపేట పట్టణంలో సాంఘిక సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఒక సామూదాయక బావికి, ఒక నీళ్ళబావికి ప్రాణప్రతిష్ఠత్సవ జరిగింది సమితి అధ్యక్షుడు శ్రీ ఏ పి. రామచంద్రారెడ్డి, బి డి వో శ్రీ అలీల్ అహ్మద్ ఆధ్వర్యాన హరిజన రైతులకు 200బస్తాల ఎరువులు పంపిణీ చేశారు హాస్టళ్లలోని బాలబాలికలకు దుస్తులు, పలకలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

శాసనసభ్యుడు శ్రీ వెంకటరెడ్డి ఈ సందర్భంలో పసంగిస్తూ సేద్యానికి అదునికి పద్ధతులు అవలంబించాలని హరిజన రైతులకు హితవు చెప్పారు.

రెండు హాస్టళ్లలోని బాలబాలికలకు దుస్తులు, పలకలు, బలపాలు, నోట్ పుస్తకాలు పంచిపెట్టారు.

లాయికల్ గ్రామంలో మూడు సేద్యపు బావుల త్రవ్వకం ప్రారంభించారు. హరిజన రైతులకు వందలస్థాల రసాయనిక ఎరువులు పంచిపెట్టారు. 602 హరిజన కుటుంబాలకు కుటుంబాలకు ప్రత్యేక ప్రముఖ జాతుల కుటుంబాలకు ప్రత్యేక స్థలాల పట్టాలను శాసన సభ్యుడు శ్రీ వెంకటరెడ్డి ప్రదానం చేశారు. 11 మంది హరిజనులకు సేద్యపు భూముల పట్టాలను తహసీల్దారు శ్రీ వెంకట్రాజ్ ప్రదానం చేశారు.

11 వందల రూపాయల ఖర్చుతో నిర్మించిన కాలనీ రోడ్డును శాసన సభ్యుడు శ్రీ వెంకటరెడ్డి ప్రారంభోత్సవం చేశారు

సాయంత్రం జరిగిన బహిరంగ సభలో అస్పృశ్యతా నిర్మూలన అవశ్యకతను వివరించే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## జహీరాబాద్

జహీరాబాద్ పంచాయతి సమితి కార్యాలయంలో ఏర్పాటయిన ఒక ప్రత్యేక సమావేశంలో మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి నరసింహారెడ్డి రాజోలు గ్రామంలోని జీజబాయ్ గ్రామాలాంతర సహకార సంఘం సభ్యులకు ఆరు రిక్షాలు ప్రదానం చేశారు.

పిరంగడిలోని అంబేద్కర్ సమష్టి వ్యవసాయ క్షేత్రం రైతులకు శాసన సభ్యుడు శ్రీ బాగారెడ్డి ఇదే సమావేశంలో ఐదు ఎలక్ట్రిక్ పంపు సెట్లు పంపిణీ చేశారు ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇండియన్ బ్యాంకుల రుణ సహాయంతో ఈ పంపు సెట్లు బిగించి దేశారు.

సమితిలోని మూడు గ్రామాలలో భూమిలేని రైతులకు ఇచ్చిన ప్రభుత్వ భూములలో వట్ సూత్ర పరకం నిధుల ముడబడిన 60 వేల రూపాయల వ్యయంతో మూడు సామూదాయక సేద్యపు బావుల త్రవ్వకం ప్రారంభించారు. హరిజన వాడలో లోరింగ్ బావుల పంపు సెట్లు మరమ్మతు తెయించారు

పసాహూర్‌లో వయోజన విద్యా కేంద్రం ప్రారంభించారు అలీపూర్ గ్రామం హరిజన వాడలో విద్యుద్దీపాలు వెలిగించారు. హరిజన రైతులకు ఎరువులు, కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు హరిజన వాడలను శుభ్రం చేశారు. హాస్టళ్లలోని బాలబాలికలకు పుస్తకాలు పలకలు దుస్తులు పంపిణీ చేశారు

## రామాయంపేట

రామాయంపేట సమితిలోని నిజాంపేట గ్రామంలో సామూహిక సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఒక సామూదాయక బావికి, ఒక నీళ్ళబావికి ప్రాణప్రతిష్ఠత్సవ జరిగింది సమితి అధ్యక్షుడు శ్రీ ఏ పి. రామచంద్రారెడ్డి, బి డి వో శ్రీ అలీల్ అహ్మద్ ఆధ్వర్యాన హరిజన రైతులకు 200బస్తాల ఎరువులు పంపిణీ చేశారు హాస్టళ్లలోని బాలబాలికలకు దుస్తులు పలకలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

## నారాయణఖేడ్

నారాయణఖేడ్ పట్టణం హరిజనవాడలో పాల్గొని సంక్షేమదినం సందర్భంగా పెక్కు కార్యక్రమాలు అమలు జరిపారు

శాసనసభ్యుడు శ్రీ ఎం. వెంకటరెడ్డి అహ్మదీపూర్ శ్రీ వెంకటాచారి ఇన్‌చార్జి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ డి వారాయణరెడ్డి నిజాంపూర్ పాడమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ శ్రీ చరణ్ కుమార్ పభృతులు ఆ మామిలో ఈ కార్యక్రమాలు ఉత్సాహంతో అమలు జరిపారు. హరిజన యువతీయువకులకు విద్యాబోధనకై కయోజన విద్యా కార్యక్రమాన్ని ప్రారంభించారు శాసనసభ్యుడు శ్రీ వెంకటరెడ్డి ఈ సందర్భంలో పసంగిస్తూ సేద్యానికి అదునికి పద్ధతులు అవలంబించాలని హరిజన రైతులకు హితవు చెప్పారు.

# ఇరాక్ అవసరాలను బట్టి నిపుణులను పంపడానికి ఇండియా అంగీకారం

బాగాద్, జనవరి 22 (పి టి.ఐ)

వ్యవసాయం, పరిశ్రమలు, ఇరిగేషన్, నిర్మాణ రంగాలలో నిపుణులైన 4 వందల మందిని ఇరాక్‌లో పని చేయడానికి భారత దేశం ఇప్పటివరకు పంపించినది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ పర్యటనానంతరం జారీ చేసిన సంయుక్త ప్రకటనలో ఇరాక్ అవసరాలనుబట్టి మరింత మంది నిపుణులను పంపి సహాయం చేయడానికి ఇండియా అంగీకరించినది

1978 ఏప్రిల్‌లో ఉభయ దేశాలు జరుదుర్తున్న అర్థిక, సాంకేతిక ఒప్పందం క్రింద భారత దేశం ఈ నిపుణులను పంపుతున్నది

కొత్తగా రెండు సాంకేతిక సంస్థల ఏర్పాటుకు, బాగ్దాద్‌లోని సాంకేతిక సంస్థ విస్తరణకు భారతదేశం అంగీకరించినది

దమురు పరిశ్రమ, వ్యవసాయం, రవాణా నీటి వనరుల అభివృద్ధి రంగాలలో ఇతోధిక సహకారానికి అంగీకరించడంతో భారత దేశం తప్పనిసరిగా నిపుణులను ఇరాక్ పంపవలసి ఉంటుంది.

సాంకేతిక నిపుణులేకాక అనేక మంది భారతీయ అధ్యాపకులు ఇరాక్ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్నారు. ఇరాక్ సిబ్బందికి భారత్ దేశంలో శిక్షణ కొనసాగించడానికి ఇండియా అంగీకరించినది

భారతదేశం అంగీకరించిన పథకాల అమలు జాప్యం జరుగకుండా చూడాలని, ప్రధాని పర్యటన సందర్భంగా జరిగిన అర్థిక సహకార సమీక్షలో అంగీకరించారు

సహకార పథకాల వివరాలు చర్చించడానికి ఇరాక్ అధికారుల బృందం వచ్చే నెల రోజు నెడుతున్నది.

## 9న విజయవాడలో విద్యార్థి యువజన సమ్మేళనం

విజయవాడ, జనవరి 22 (పి టి. ఐ)

జయప్రకాశ్‌నారాయణ్ ఇక్కడికి రానున్న సందర్భంగా ఫిబ్రవరి 9వ తేదీన ఆంధ్ర ప్రాంత విద్యార్థి యువజన సమ్మేళనం విజయవాడలో జరుగుతు

# చమురు, ఖనిజాల అన్వేషణలో టాంజానియాకు సహాయం

## సంయుక్త ప్రకటనలో ఇండియా హామీ

న్యూఢిల్లీ, జనవరి 22 (పి టి ఐ)

రమణ, ఖనిజాల అన్వేషణలోను మత్స్య పరిశ్రమాభివృద్ధిలోను టాంజానియాకు సహాయం చేయడానికి భారతదేశం బాగ్దాన్ చేసినది

టాంజానియా రాష్ట్రపతి ఉపాధ్యక్షుడు పరాని రవిడ్ ఫోమే శనివారం మనదేశంలో ఎనిమిదిరోజులు పర్యటించిన అనంతరం గతరాత్రి జారీచేసిన సంయుక్త ప్రకటనలో అవిధంగా పేర్కొన్నారు.

ఉభయదేశాల సంబంధాలలోను శనివారం పర్యటన ఎంతో ప్రముఖమైనది, ప్రాధాన్యము కలదీ అనికూడా సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు

ఆర్థిక, సాంకేతిక, శాస్త్రీయరంగాలలో ఉభయదేశాల మధ్య సంపూర్ణ సహకారం కొనసాగుతూండటం పట్ల సంతృప్తి ప్రకటించారు ఇమ్మడి కమిషన్ గుర్తించిన విషయాలు ఎంతవరకు సాధించినవో సమీక్షించడానికి తరచు సమావేశం కావాలని నిర్ణయించారు

అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితివల్ల ఏర్పడిన ఇబ్బందులు దృష్ట్యా, ఆర్థిక సాంకేతిక శాస్త్రీయ రంగాలలో వర్ధమాన దేశాలు మరింత సన్నిహితం కావాలని, పరస్పర లాభదాయకంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేసారు ఐక్యరాజ్యసమితి ఆరవ ప్రత్యేక మహాసభల తీర్మానాలను అమలుచేయాలని కూడా విజ్ఞప్తి చేసారు

ఆసియా ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో వలసం నిర్మూలనకు సమగ్ర కృషి చేయాలని ఉభయపక్షాలు తమ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించారు

ఇజ్రాయిల్ దురాక్రమణను ఖండించి, అరబ్ ప్రజల పోరాటానికి మద్దతు ప్రకటించారు. దక్షిణాఫ్రికా జాతి విచక్షణ విధానాలను గర్హించారు

## టాంజానియాపర్యటనకు జట్టి అంగీకారం

న్యూఢిల్లీ, జనవరి 22 (పి టి ఐ)

టాంజానియాలో పర్యటనకు ఉపరాష్ట్రపతి జట్టి. టాంజానియా ఉపాధ్యక్షుడు కబాబా ఆహ్వానాన్ని స్వీకరించారు.

## కొల్లాపూర్‌లో భారత చైనా మిత్రమండలి మహాసభ

కొల్లాపూర్, జనవరి 22

భారత చైనా మిత్రమండలి మహాబూబ్ నగర్ జిల్లా శాఖ మహాసభ కొల్లాపూర్‌లో జరిగింది మహాసభ పాల్గొనడానికి ముందు దాదాపు 4000 మంది 'భారతచైనా మైత్రి వర్ధిల్లాలి' అని నినాదాలిస్తూ ఊరేగింపు జరిపారు

శ్రీశ్రీ, కాళీపట్నం రామారావు, పద్మపాదవెంకటేశ్వరరావు, శత్రుఘ్న, డాక్టర్ బాలకృష్ణయ్య, మూడవరావులు పసంగిస్తూ నేటి ఈ పరిస్థితిలో చైనాతో మైత్రి సంబంధాల అవశ్యకతను వివరించారు. సభలో ఈ కింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు

భారత చైనా సరిహద్దు ప్రశ్నపై తొలగిన పరిస్థితిని ముందుగా చైనాలోని తన రాయబారిని వెనక్కి పిలిపించుకొన్నదని ఒక తీర్మానంలో ఆరోపిస్తూ సంబంధాల పునరుద్ధరణ కోసం యిప్పుడు మన పక్షమే తన రాయబారిని చైనాకు పంపించాలని సూచించారు

'సికింద్రాబాద్ కుట్ర' కేసులో జరిగిన భారత చైనా మిత్రమండలి రాష్ట్ర కార్యదర్శి కె వి రమణారెడ్డి, కార్యవర్గ సభ్యులు నరవరిరావు, కోదేశ్వర రావు, ఎం. టి ఖాన్‌ల అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వారిని వెంటనే విడుదల చేయాలని ఒక తీర్మానంద్వారా కోరారు

## యు.జి.సి. కమిటీ ఉస్మానియా అభివృద్ధి పథకాల తనిఖీ

హైదరాబాద్ జనవరి 22 (పి.టి.ఐ)

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ బృందం పంచవర్ష పథకాల రాష్ట్ర విశ్వవిద్యాలయాల మదింపు సంగం ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి పరిశోధనా పథకాలను రెండురోజులపాటు తనిఖీ చేసినది

ఈ సంగానికి డాక్టర్ ఎస్ శోవాల్ అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎం వి రాజగోపాల్‌తో సహా 18 మంది సభ్యులు ఉన్నారు. ఈ నెల 20వ తేదీన ఈ సంగం ఇక్కడికి వచ్చినది.

వైస్-ఛాన్సలర్‌తోను, వివిధ శాఖాధిపతులతోను, క్యాంపస్ కళాశాలల ప్రిన్సిపాళ్లతోను వారు చర్చలు జరిపారు వివిధ కళాశాలలను, యూనివర్సిటీలో శాఖలను వారు సందర్శించారు.

## చంద్రికాపూర్‌లో దొంగల బెడద: సత్వరచర్యలకై విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 22

నగరంలోనిసంద్రికాపూర్ పాంతంలో 20వ తారీఖున ఇదివరకు ఒకటి గా మూడు ఇళ్లలో దొంగలు ప్రవేశించడం, తరచు ఇలాగే దొంగతనాలు జరుగుతూ ఉండటం ఆ ప్రాంత ప్రజలకు ఎంతో ఆందోళన కలిగిస్తున్నదని పోలీసు అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకొని ప్రజల భయాందోళనలు తొలగిపోయేట్లు చేయాలని చంద్రికాపూర్ యువజన వ్యాయామశాల ప్రధాన కార్యదర్శి శ్రీ పృథ్వీరాజ్, కొండెలగూడ పౌర సంక్షేమ సంగం సహాధ్యక్షుడు సి ని మా ఉద్యోగుల సంగం ప్రధాన కార్యదర్శి సలామ్ సహీదీ వేర్వేరు ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## వర్ణవివక్షణపట్ల అమెరికా నిష్క్రియత్వం: మొబుటో విమర్శ

కిన్‌షాసా, జనవరి 22 (ఎ ఎఫ్ పి)

ఆఫ్రికాకు వలసపాలననుండి విముక్తి కలిగించడానికి అమెరికా ఏమీచేయలేదని జాయిర్ అధ్యక్షుడు మొబుటో సెసెసెకో ఆరోపించారు

కిన్‌షాసాలో జరిగిన ఐదవ ఆఫ్రికా అమెరికా మహాసభలో మాట్లాడుతూ మొబుటో అవిరళంగా అన్నారు ఆ మహాసభకు అమెరికా పార్లమెంటుసభ్యులు 27 మంది ఆఫ్రికాదేశాల ప్రతినిధులు 16 మంది హాజరైనారు ఆఫ్రికాలో అమెరికా విధానంపై పరిశీలన జరపడానికి ప్రధానంగా ఈ సమావేశం ఏర్పాటు చేయబడిన దని తన ఉద్దేశ్యంలో అమెరికా రాయబారి ఆఫ్రికాకు అనే వ్రాయడి అనలంబిస్తున్నదని మొబుటో అన్నారు.

గతంలో ఆఫ్రికాకు అమెరికా ఆర్థిక సహాయమిచ్చినందుకు మొబుటో కృతజ్ఞతలర్పించారు. ముఖ్యంగా బెల్జియన్ కాంగో స్వతంత్రమైన తర్వాత ఐక్యరాజ్యసమితి శాంతి రక్షణదళం వ్యయం కింద సహాయం అందజేసినందుకు ఆయన కృతజ్ఞతలర్పించారు అమెరికా పార్లమెంట్ సభ్యులను దేశించి పసంగిస్తూ శాంతికాముకులైన మీ దేశం ప్రజలు ఆఫ్రికాలో వసలపాలనను వర్ణవివక్షణను తొలగించడానికి ఏమీచేయకపోవడం విచారకరమైన విషయం అని అన్నారు

## పాల్వంచమనుగూరు రైల్వేలైన్ సర్వేపూర్తి

భద్రాచలం, జనవరి 22 (హి స)

పాల్వంచనుండి మనుగూరు బొగ్గుగనుల ప్రాంతానికి రైలు మార్గం వేయగలమని, దీనికి సంబంధించిన సర్వే పూర్తి అయిన దని దక్షిణమధ్య రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ సి వి కె మీనన్ వెల్లడించారు.

శ్రీ మీనన్ భద్రాచల రాముని దర్శనం చేయడానికి వచ్చిన సమయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, దేవస్థానం అధికారులు స్వయంగా చేపట్టేచేపడల, దూర ప్రయాణీకుల సౌకర్యార్థం ఒక టౌన్ బుకింగ్ ఆఫీసునుతెరువగలమని అన్నారు

యాత్రికుల వాకర్షించడానికి అన్ని ముఖ్య రైల్వే స్టేషన్‌లలోనూ భద్రాచల రాముని చిత్రపటాలను ప్రదర్శించగలమని శ్రీ మీనన్ దేవస్థాన కార్యనిర్వాహకోద్యోగి శ్రీ సూర్యయ్యకు హామీ ఇచ్చారు

## వీరాభిమన్యు యువజన భజన మండలి

హైదరాబాదు జనవరి 22

ఈ నెల 19వ తేదీన వీరాభిమన్యునగర్ (సబ్జిమండి)లోని 'వీరాభిమన్యు యువజన భజన మండలి' కార్యవర్గం ఎన్నికలు జరిగినవి శ్రీ జ. దశరథ అధ్యక్షులుగా ఎన్నికైనారు శ్రీ ఆర్. కె కృష్ణ ఉపాధ్యక్షులు పె సుభాష్ గౌరవ కార్యదర్శి కె శివరాజ్ ఉప కార్యదర్శి ఎమ్ ప్రకాశ్ కోశాధికారి. ఎన్ కృష్ణ పుస్తకాధికారి, పి. ప్రకాశ్, టి రాజేశ్వర్, బి బాలయ్య, ఆర్. కె. జకిషన్, టి నర్సింహా సభ్యులు.

## ధర్మప్రచారానికి తిరుపతి దేవస్థానం ఆర్థిక సహాయం

తిరుపతి జనవరి 22 (పి. టి ఐ)

విశ్వహిందూ పరిషత్‌వారు చేపట్టే హిందూమత ప్రచార కార్యక్రమాలన్నిటికి తిరుపతి దేవస్థానం ధనసహాయం చేస్తుంది

దేవస్థానంలోని చైర్మన్ శ్రీ సి అన్నారావు ధార్మిక పరిరక్షణం పాల్గొన్నవారికి అధ్యక్షత వహిస్తూ ఈ విషయాన్ని చెప్పారు. హిందూ ధర్మ సమ్మేళనం సందర్భంగా నిన్న సాయంత్రం ఈ ప్రాంగణంలో జరిగినది

హిందూ ధర్మ ప్రచారం కోసం తిరుపతిలో హిందూ శిల్పం, చిత్రకళ, మతగ్రంథాల మ్యూజియం ఒకదాన్ని దేవస్థానం త్వరలో ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు

పదర్శనాన్ని లోకసభ మాజీ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రారంభించారు

ఆయన మాట్లాడుతూ వేదాలను, పురాణాలను అన్ని భారతీయ భాషలలోకి తర్జుమా చేయించి ఉచితంగా పంపిణీ చేయాలని సూచించారు

ఈ ప్రదర్శనంలో శ్రీ గోవర్ధన్ సేకరించిన 800 రకాల గణపతి చిత్రాలు, సిద్ధిపేట జానపదులకు రాజయ్య గీసిన "సప్తగిరి" వెంకటేశ్వరస్వామి చిత్రాలు శ్రీ పాటూర్కర్ గీసిన శివాజీ జీవన చిత్రాలు వున్నాయి

ఇక్కడ జరుగుతున్న విశ్వహిందూ సమ్మేళనంలో 35వేల మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు రాష్ట్రం నుండి కూడా అనేక వేల మంది వచ్చారు

ఈ సమ్మేళనం ప్రతినిధులందరికీ ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు.

## స్వదేశీ సామగ్రి కొనుగోలుకు రైల్వేల ప్రాధాన్యం

న్యూఢిల్లీ జనవరి 22 (పి టి ఐ)

రైల్వేలు సాలీనా 500 కోట్ల విలువచేసే సామగ్రిని కొంటాయని దిగుమతి చేసుకొనే సామగ్రికన్నా స్వదేశంలో తయారయ్యే సామగ్రి కొనుగోలుకే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు రైల్వే శాఖ అధ్యక్షులు ఎం ఎస్. జెరీ తెలిపారు

మార్కెటింగ్, మేనేజిమెంటు సంస్థ ఏర్పాటు చేసిన రెండు రోజుల గోష్ఠిలో పసంగిస్తూ ఎమ్ ఎస్ జెరీ దేశవాళీ సోర్సు అభివృద్ధికి రైల్వేలు అధిక ప్రాధాన్యాన్ని ఇస్తున్నాయని 1961-62 లో రైల్వేలు 80 శాతం సామగ్రిని దిగుమతి చేసుకొనేవని ఇప్పుడు రైల్వేలు దిగుమతులను పదిశాతానికి తగ్గించాయని తెలిపారు

ఐదు వేల కోట్ల పెట్టుబడులు కల దేశంలోకెల్లా పెద్ద పరిశ్రమ అయిన రైల్వేలలో 15 లక్షల మంది పని చేస్తున్నారని సాలీనా దాదాపు 40వేల రకాల సామగ్రి రైల్వేలు జరీదు చేస్తున్నాయని రైల్వేల సాలీనా పెట్టుబడి అర్థ వివిధ పథకాల మొత్తం అర్థంలో ఉపయోగపడుతుందని దేశీయ పరిశ్రమలను అభివృద్ధి పరచేలక్ష్యంతోనే రైల్వేలు పనిచేస్తున్నాయని జెరీ వివరించారు.

## భూగర్భ ఉష్ణశక్తి వినియోగానికి ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 22 (పి టి ఐ)

భూగర్భ ఉష్ణశక్తిని అన్వేషించి వినియోగంలోకి తెచ్చడానికి సమితి అభివృద్ధి కార్యక్రమ సంస్థతో భారత ప్రభుత్వం ఒక ఒప్పందాన్ని చేసుకున్నది

సమితి అభివృద్ధి కార్యక్రమ సంస్థ ఉపకులపతి డాక్టర్ హన్స్ టి పిచెల్ జి సి బాడ్బరి అందచేసిన పత్రం పాతిపదికగా ఈ ఒప్పందాన్ని చేసుకున్నారు

భారత భూగర్భ పరిశోధనా సంస్థ హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్ మహారాష్ట్రలో ఇప్పటివరకు 260 ఉష్ణజలాల ఊటలు లభించే ప్రదేశాలను కనుగొన్నది. ఉష్ణజలాల ఊట బావుల తవ్వకానికి అవసరమైన యంత్రాలను నిపుణులను సమితి అభివృద్ధి కార్యక్రమ సంస్థ అందచేస్తుంది భారత ప్రభుత్వం ఇతర సిబ్బందిని స్థానిక పౌకర్యాలను కలిగిస్తుంది ఈ సంస్థ సహాయంతో భారత ప్రభుత్వం దిల్లీలో లోడ్ డిస్పాచ్ డయలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుంది

## గోధుమలు తెస్తున్న నౌకలో విదేశీ వస్తువుల అక్రమరవాణా

కుక్, జనవరి 22 (హి స)

అమెరికానుండి గోధుమలు తీసుకు వస్తున్న ఓడలో కాంట్రాబాండ్ సరుకు అధికారులు తనిఖీచేసి రు 90వేల విలువగల విదేశీవస్తువులను పట్టుకున్నారు టేప్ రికార్డరు, సిగరెట్లు లైటరు టెప్ రికార్డర్లు మొదలైనవి ఈ సరకులలో వున్నాయి.


## పశువుల వేలము

గవర్నమెంటు క్యాటిల్ బ్రీడింగు ఫారం

కరీంనగర్, కాగజ్‌నగర్ తేది 9-2-1975 ఆదివారము ఉదయం 11 గంటలకు పాడి పశువులు అభివృద్ధి కేంద్రం ఆవరణలో బహిరంగ వేలమునందు ఈ దిగువ మదహరించిన పశువులు అమ్మబడును.

| | | |
|---|---|---|
| 1) | ముఱ్ఱ గేదెలు | 9 |
| 2) | ముఱ్ఱ పడ్డలు | 1 |
| 3) | ముఱ్ఱ దున్నలు | 5 |
| 4) | ముఱ్ఱ ఆడదూడలు | 1 |
| 5) | ముఱ్ఱ మగదూడలు | 1 |
| 6) | ఎడ్లు | 1 |
| 7) | గుఱ్ఱం | 1 |

వేలముయొక్క నిబంధనలు

1 వేలము మొదలగుటకు ఒక గంట ముందుగానే వేలం పాడువారు రు. 100 వందరూపాయలు నగదు సూపరింటెండెంటు గారి కార్యాలయములో డిపాజిటు చేయవలెను

2 వేలం అయిన తరువాత వేలంలో పశువులను కొనినవారికి డిపాజిటు తిరిగి ఇవ్వబడును.

